


# నవభూమి వరంగల్

అనుబంధం

14 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను

# పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులను నిర్వర్తించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధానసమావేశ మంది రంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపుకలెక్టర్లు(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్(రెవెన్యూ)రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల 16న ఘనపూర్(స్టేషన్)లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులనుబాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్ళే వరకు ఎక్కడా కూడా ఎటువంటిపొరపాట్లకుతావులేకుండా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరెవరికి ఏఏ బాధ్యతలు అప్పగించారో వారు సమర్థ వంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది,బ్యారికేడింగ్,అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని స్టేజ్,పోడియమ్స్, ఫ్లెక్సీ పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటుచేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి వసతి,మూత్రశాలలు,మజ్జిగ ప్యాకెట్లు, ప్రతి కంపార్ట్మెంట్లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియ మించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంత రాయం కలగకుండా తగు జాగ్రత్తలను పాటించాలని,సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులోఉంచాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని తెలిపారు. ఈసమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఫర్టిలైజర్ యజమానులకు

# క్షేత్ర ప్రదర్శన






### ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి

# 800కోట్లు మంజూరు

- పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎంకి ఘన స్వాగతం పలకాలి
- మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయించుకోవాలి
- అందరం కలిసికట్టుగా పని చేసి సభను విజయవంతం చేసుకుందాం
- మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** ఒక్క ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధికి800కోట్ల నిధులు కేటాయించడం చాలా గొప్ప విషయమని నియోజక వర్గ ప్రజలపైన ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమకు ఇది నిదర్శనమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జిల్లాలోని వేలేరు మండల కేంద్ర%శీ% రెడ్డి కమ్యూనిటీ హాల్లో మండలకాంగ్రెస్పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మండలలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జన సమీకరణపై గ్రామాల వారీగా వివరాలను అడిగితెలుసుకున్నారు. గత ఏడాది కాలంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 800వందల కోట్లు మంజూరుతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ఈప్రాంతానికి ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ జన సమీకరణ సందోహంతో ఘన స్వాగతం పలకాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.. అడిగిన వెంటనే కాదనకుండా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి మనందరం ధన్యవాదాలు తెలపాలన్నారు. నియోజక వర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని ఎక్కువ నిధులను మంజూరు చేపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మనందరం కలిసి కట్టుగా పనిచేసే 16వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. పార్టీలో ఎవరూ గొప్పకాదని పార్టీనే గొప్పని కావున కొత్తపాత అనేభేదంలేకుండా అందరం సమిష్టిగా కలిసి పనిచేయాలని తెలిపారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్పార్టీ బలం పెరిగిందని ఈసభ ద్వారా మన బలమేమిటో నిరూపించు కోవాలను అన్నారు. వచ్చే జూన్ నాటికి వేలేరు మండలంలోని ప్రతి చెరువుకు గోదావరి జిల్లాలో తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అలాగే మల్లన్న గండి లింక్ వన్ పనులను వచ్చేవర్షాకాలంలోపూర్తిచేసిపంటపొలాలకు సాగునీరు అందించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు మండల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని అలా చేయని యెడల స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లను అడగనని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడియం సమక్షంలో రాగల్ల శ్రీహరి కాంగ్రెస్లో చేరిక



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్పార్టీలో చేరినట్లు జిల్లా న్యాయవాది రాగల్ల.శ్రీహరి తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ప్రజాపాలన సారధి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 800 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈనెల16న నియోజకవర్గ కేంద్రానికి ముఖ్య అతిథులుగా విచేస్తున్న సిఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరికకు ప్రత్యేక చొరవతీసుకున్న లింగాలఘనపురం మాజీ జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలతో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తూన్నా మన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్పార్టీపిలుపు మేరకు సీనియర్ నాయకులను సంప్రదిస్తూ ప్రజలకోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.పేరుపేరునా లింగాల ఘనపురం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ,పోరెడ్డి మల్లారెడ్డి,కీసర దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు గుగ్గిళ్ల నర్సయ్య,, రాజా రవీందర్ రెడ్డి, బర్ల కుమార్, బోయిని శ్రీనివాస్,ఏలే మూర్తి,నీలం మోహన్, యూత్ అధ్యక్షులు చీటకోరు సంపత్లకు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అన్ని గ్రామ శాఖల,నాయకులకు,ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాగళ్ళ శ్రీహరి.తెలిపారు.

## 5వ తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం



**మంగపేట, మార్చి 13(నవభూమి ):**మంగపేట ప్రాథమిక పాఠశాల లో 5వ తరగతి విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటస్వామి అధ్యక్షతన విడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి మేనక మేడం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల పరిస్థితిని మరియు భవిష్యత్ ను వివరించారు. జ్వల చారిటేబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు సమాజంలో నడవడికను అలవరుస్తారు వీరు సమాజం లో ఎక్కడైనా జీవించే మానసిక స్తైర్యాన్ని నేర్పిస్తారు అని కొనియాడారు అనంతరం పాఠశాల బృందం నరేష్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎస్ డి. నయీమున్నిసా బేగం ఆర్. వందన, కె. అంజువా, ఎండి. అస్మా, కె. అంకితలు పాల్గొన్నారు

# ఫర్టిలైజర్ యజమానులకు క్షేత్ర ప్రదర్శన




**మంగపేట మార్చి13(నవభూమి):** మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గురువారం నాడు జిల్లాలోని ఫర్టిలైజర్ యజమానులకు దేసి శిక్షణ తరగతులలో భాగంగా పామాయిల్ మరియు ఆడ,మగ వరి సాగుపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఫర్టిలైజర్ షాపు యజమానులకు సంబంధిత అధికారులచే నిర్వాహకులు అవగాహన కల్పించారు.క్షేత్ర ప్రదర్శనకు రెండు బ్యాచ్ ల మొత్తం సుమారు 80 మంది హాజరవగా స్థానిక ఉద్యానవన శాఖ అధికారిని కోపిరి లావణ్య పామాయిల్ పంట సాగు విధానంపై మరియు ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సహాయం గురించి వివరించారు. సాగులో యాజమాన్య పద్ధతులపై మాట్లాడారు కే ఎన్ బయో సైన్స్ కంపెనీ ప్రతినిధి కటుకూరి సాంబశివరావు మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకునే విధానం గురించి సాగులో నీటి యాజమాన్య పద్ధతి ప్రధాన మరియు సూక్ష్మ,పోషకాల లోపాల వలన వచ్చే తెగుళ్లు మరియు వాటి నివారణ చర్యల గురించి ఫర్టిలైజర్ యజమానులకు వివరించారు. సాగు విధానంలో ఏదైనా పొరపాటు జరిగితే మున్ముందు మొక్క లోపాలను వ్యక్తం చేసే ప్రమాదం ఉందన్నారు.ఫ్యాక్టరీ ఏర్పాటు ఆలస్యమైన రైతులకు నష్టం లేదని ప్రతి మండలంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కే ఎన్ బయోసైన్స్ ద్వారా పామాయిల్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరగనున్నట్లు వివరించారు. పామాయిల్ సాగుకు అన్ని నేలలు అనుకూలమేనన్నారు అనంతరం బేయర్ కంపెనీ ఆర్గనైజర్ పామాయిల్ రైతు ఆచంట శ్రీనివాసరావు మాట్లాడుతూ సాగులో తన అనుభవాలను ఫర్టిలైజర్ షాపు యజమానుల శిక్షణ తరగతులలో భాగంగా క్షేత్రప్రదర్శనకు వచ్చిన డీలర్లకు వివరించారు.మిగతా పంటలతో పోలిస్తే పామ్ఆయిల్ రైతుకు లాభదాయకమైన పంటఅని మున్ముందు మరింతమంది ఈ దిశగా పయనించాలన్నారు.బెయర్ కంపెనీ రీజినల్ మేనేజర్ రాజ్ బార్ ఆడ,మగ వరి సాగు విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో దేసిట్రైనింగ్ అధికారి బండి స్వామి,ఫర్టిలైజర్స్ సంఘ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు,వివిధ మండలాల ఫర్టిలైజర్ షాపు యజమానులు పాల్గొన్నారు

# పేరు గొప్ప...ఊరు దిబ్బ

- నిర్మాణంలో ఆగిపోయిన మోడల్ స్కూల్ హాస్టల్ భవనం ప్రారంభించి 10 ఏండ్లు పూర్తి
- మధ్యంతరంగా చదువు మానేస్తున్న మారుమూల గ్రామాల విద్యార్థులు
- అప్ అండ్ డౌన్ చేయలేక పేద విద్యార్థుల అవస్థలు

**మహాముత్తారం మార్చి13 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పూర్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో కలదు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన మండలం అభివృద్ధికి నోచుకోని మారుమూల ప్రాంతం మహాముత్తారం. దొబ్బలపాడు అనే గ్రామంలో 2013-14వ సంవత్సరంలో ప్రభుత్వం మోడల్ స్కూల్ పాఠశాలను ప్రారంభించింది. అదే సంవత్సరంలో విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉండాలని కొన్ని కోట్ల నిధులతో హాస్టల్ భవన నిర్మాణం ప్రారంభించింది. ఈ భవన నిర్మాణం ప్రారంభించి 10 సంవత్సరాలు అయినా ఇంకా పూర్తిగాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ హాస్టల్ భవన నిర్మాణంలో ముగ్గురు గుత్తేదారులు కాంట్రాక్టు పట్టి మారినట్లుగా సమాచారం. కాబట్టి గుత్తేదారులే మంజూరైన నిధులు మింగేసారా? లేదా బడ్జెట్ లేక నిర్మాణం ఆగిపోయిందా? అనే కోణంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. ఈ భవన నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వెనుక ఎవరి హస్తం ఉందనేది? ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశమైంది. మంథని నియోజకవర్గంలో ప్రతి మండలంలో మోడల్ స్కూల్ కు హాస్టల్ భవనం ఉంది కానీ ఒక్క మహాముత్తారం మండలంలో లేదు, మహాముత్తారం మండలం ఇతర మండలాల కంటే అభివృద్ధిలో ముందు ఉందా లేకా వెనకాల ఉందా అని ప్రజలు బేరీజ్ వేసుకుంటున్నారు. దొబ్బలపాడు మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు మొత్తం 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. హాస్టల్ వసతి లేక విద్యార్థులు ఇంటి దగ్గర నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ ప్రైవేట్ వాహనాలు కిరాయికి తీసుకొని వచ్చి చదువుకుంటున్నారు. ఇలా చాలామంది గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు అప్ అండ్ డౌన్ చేయలేక ఆర్థిక స్థోమత లేక మద్యాంతరంగా చదువులు మానేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు బాధలు వ్యక్తం చేస్తున్నారు. మారుమూల పల్లెలు, గ్రామాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మోడల్ స్కూల్ కి హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తే పేద విద్యార్థులకు పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు, కంపాస్ బాక్సులు,దుప్పట్లు, విద్యార్థులకు దుస్తులు, నాణ్యమైన విద్య అందుతాయి, ప్రయాణ చార్జీలు తప్పుతాయి, ఆటపాటలతో పాటు ముఖ్యంగా చదువు మీద ఏకాగ్రత కలుగుతుంది తద్వారా ఉన్నత చదువులు చదివే జ్ఞానాభివృద్ధి కలుగుతుంది. ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి కానీ ప్రభుత్వం మహాముత్తారం మండలానికి ఆ అవకాశం ఇవ్వడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. హాస్టల్ జీవితం సమాజంలో విలువలతో కూడిన జీవితం ఎలా జీవించాలో నేర్పుతుంది. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం మహాముత్తారంలోని ఏజెన్సీ గ్రామాల బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని పేద విద్యార్థులకు విద్యనందించాలనే ఉద్దేశంతో తక్షణమే నిర్మాణంలో ఆగిపోయిన దొబ్బలపాడు మోడల్ స్కూల్ హాస్టల్ భవనం ప్రారంభించి పూర్తిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



**మంగపేట, మార్చి 13(నవభూమి ):**మండలంలోని అకినేపల్లి మల్లారం లో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది పురోహితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి వెంకటరమణ దంపతులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి కృష్ణారెడ్డి భార్గవ్ దాట్ల సుబ్బరాజు భూమా రంగారావు గుమ్మడి బాపయ్య గంగాధర్ రెడ్డి మాధవరెడ్డి అకినేపల్లి మల్లారం టి కొత్తగూడెం జంట గ్రామాల భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## గ్రామాల్లో త్రాగు నీటి యెద్దడి లేకుండా చూడాలి



**మంగపేట, మార్చి 13(నవభూమి):** జిల్లా కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు,మంగపేట మండల పరిధిలో గల గ్రామ పంచాయతీల యందు త్రాగు నీటి సరఫరా మరియు వడదెబ్బ నివారణ గాను తగు చర్యలు తీసుకొనుట పై రైతు వేదిక మంగపేటలో గురువారం జిల్లా పరిశ్రమల కార్యాలయము మరియు మండల ప్రత్యేక అధికారి డిస్ట్రిక్ట్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.మంగపేట మండల పరిధిలో ఎలాంటి త్రాగు నీటి యెద్దడి లేకుండా చూడాలని మరియు త్రాగు నీరు సమస్యలు వెను వెంటనే పరిష్కరించాలని ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, స్కూల్ పిల్లలు వడ దెబ్బ తగలకుండా తగు చర్యలు ఏర్పాటు చేయాలనీ మండల ప్రత్యేక అధికారి తెలియజేశారు.ఈ సమావేశములో బి. బద్రు, ఎంపీడీఓ, తహసీల్దార్ తోట రవీందర్ , యాకయ్య ఏ ఈ(ఆర్ డబ్ల్యూ ఎస్), మమత ఎంపీఓ, మండల విద్యాశాఖ అధికారి పోదెం మౌనిక ,మండల వ్యవసాయ అధికారి చేరాలు , మండల ఏ ఈ ఓ లు,మండలమెడికల్ ఆఫీసర్స్ అన్ని యాజమాన్య, స్కూల్స్ హెడ్ మాస్టర్స్,ఏ పిఓ, ఏపీఎం ఐకేపీ,టి ఏ, ఎఫ్ ఏ, పంచాయతీ కార్యదర్శులు, ఏ ఎన్ ఏం,ఆశాలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ముందస్తుగా హెూలీ సంబరాలు

**కాటారం,మార్చి 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో గురువారం రోజున ముందస్తు హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునిత ఆద్వర్యంలో ఉపాద్యాయులు,విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ,కుంకుమతో బొట్లు పెట్టుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునిత తో పాటుగా ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



### బిజెపి ఎంపీ డీకే అరుణ పార్లమెంట్లో మాట్లాడిన వాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

- ◆ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్లో మాట్లాడిన బిజెపి ఎంపీ డీకే అరుణ
- ◆ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**మహాముత్తారం మార్చి13 నవభూమి:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బిజెపి ఎంపీ డీకే అరుణ మాట్లాడిన మాటలను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ తీవ్రంగా ఖండించారు. పార్లమెంటు సమావేశంలో బిజెపి ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ వాల్మీకి బోయలు విద్య ఉద్యోగ పరంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారిని షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని మాట్లాడడం జరిగిందని అన్నారు, వారి మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులను చేర్చాలని మాట్లాడే బిజెపి ఎంపీ డీకే అరుణ, ఫిబ్రవరి నెలలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయింపులు చేయనప్పుడు ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడలేదని అన్నారు, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా మోసం చేస్తావుంటే పెదవి ఎందుకు విప్పడం లేదన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుకరిస్తూ ఉంటే రిజర్వేషన్లు ఎలా అమలు జరుగుతాయి అని ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడటం లేదని, బిజెపికి వెనుకబడిన తరగతుల అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఇది బిజెపి ద్వంద వైఖరుకు నిదర్శనమని ప్రశ్నించారు, ఏ తరగతులలో ఉన్న అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే వారికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయవచ్చని అంతేకానీ మరొక జాబితాలో కలపడం అంటే గొడవలకు ఆద్యం పోయడమే అని అది బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన మండిపడ్డారు, ఎస్టీ జాబితాలో చేర్చుతే అభివృద్ధి చెందుతామనే పోబియాలో ఉండకూడదని వెనుకబడిన తరగతులకు ఆయన విజ్ఞప్తి చేశారు, కేవలం ఓట్ల కోసం ఆడే రాజకీయ క్రీడలో ఎవరు పావులు కావద్దని అన్నారు, ఎస్టీ జాబితాలో చేర్చడం వలన అభివృద్ధి చెందుతారనే అనుకుంటే ఎస్టీ జాబితాలో ఇదివరకు ఉన్న ఎస్టీలు 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దుర్భరమైన జీవితాలు ఎందుకు గడుపుతున్నారో విజ్ఞతతో ఆలోచించాలని అన్నారు.ఎస్టీ జాబితాలో ఇతర తెగలను ప్రభుత్వాలు పాలకులు కలపాలనే ఆలోచనను విరమించుకోవాలని లేకపోతే తీవ్రమైన ఆందోళన పోరాటాలు, నిరసన సెగలు ప్రభుత్వం మీద చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

### ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ పరీక్ష ఫలితాలను

# విడుదల నయవంచనే

- ◆ మెజార్టీ ఎస్సికులాలకు ఉద్యోగాలు దక్కనీయకుండా ద్రోహానికి గురయ్యారు
- ◆ అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకు రావాలి
- ◆ ఏమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ
- ◆ ప్రభుత్వ మోసపూరిత నిర్ణయాలతో నష్టపోతున్నాం

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయడం నయవంచనేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్రప్రధానకార్యదర్శి, రాగల్ల ఉపేందర్ మాదిగ విమర్శించారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ,ఒకవైపు ఎస్సి వర్గీకరణపై చట్టం చేస్తామని ప్రభుత్వం నమ్మించి మాలల ఒత్తిడికి తలొగ్గి%శీ%ధని ఆరోపించారు.ఉన్న ఉద్యోగాలు మాదిగలతో పాటుగా మెజార్టీ ఎస్సి కులాలకు కూడా దక్కనీయకుండ కుట్రలు పన్నారని మండి పడ్డారు.జఫర్ ఘడ్ మండల కేంద్రంలో ఎస్సి వర్గీకరణ లేకుండానే తెలంగాణలో విడుదల చేస్తున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలు వాయిదా వేయాలని, కోరుతూ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో సంపూర్ణ మైన వర్గీకరణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేస్తూ ఏంఆర్పిఎస్,ఎంఎస్పీల ఆధ్వర్యంలో చేస్తున్ననిరవధిక నిరసన నిరాహారదీక్షలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఏంఎస్పి జిల్లాఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ అధ్యక్షత వహించిన దీక్షకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పాల్గొన్నారు.ఈసంద ర్భంగా దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు.అంగీకరణ ప్రకారమేతెలంగాణ రాష్ట్రంలోఉద్యోగనియామకాలు చేపట్టాలని టీచర్ల నియామక ప్రక్రియతో నాడు నష్టానికి గురిచేసి ఇచ్చిన మాటను తప్పి మళ్ళీ నేడు వర్గీకరణ లేకుండానే వివిధ ఉద్యోగ నియామకాలు చేపడుతూ అన్యాయం చేయడం తగదని ప్రశ్నించారు.రేవంత్రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ పరీక్షా ఫలితాలకు వర్గీకరణ వర్తించేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఎస్సీవర్గీకరణప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలనిడిమాండ్ చేశారు.శాసనసభ సాక్షిగా మాట్లాడిన మాటలకే విలువనివ్వని ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసమే మాలల ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన మాటను తప్పి దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్గా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడని, రాజకీయ భిక్షా పెట్టిన మాదిగలకి నమ్మక ద్రోహం తలపెడ్డాడని గుర్తుచేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో ఎస్సీవర్గీకరణ అమల్లోకితీసుకు రావడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యతని ఆన్నారు. కావున ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మోసపూరిత విధానాలను నమ్మించి చేసే ద్రోహాన్ని విడ నాడకపోతే కాంగ్రెస్కు తగిన విధంగా గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గాదేపాక మహేందర్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఇల్లందుల రాంబాబు జిల్లా నాయకులు ఇల్లందుల సంపత్ ఎంఎస్పీ జిల్లా నాయకులు గంగాధరి రవీందర్ ఎంఎస్పీ జిల్లా నాయకులు ఇల్లందుల యాకనాదం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దాట్ల శోభన్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడ్ల కొమరయ్య మాదిగ బిజెపి ఎస్సి సెల్ నాయకులు గాదేపాక.శ్రీను,ఏంఆర్పిఎస్ గ్రామఅధ్యక్షులు గాదే.కుమార్ మాదిగ, కాశిపాక ప్రమీల, తాటీకాయల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండిన వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** జిల్లాలో ఎండిపోయిన వరి పంటలకు ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాను చేపట్టడం జరిగిందనీ నాయకులు తెలిపారు.ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ,జిల్లాలోని పంటల ఎనమరేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే జిల్లాలో రైతుల పంటలు ఎండిపోతున్న ఈదుస్థితి నెకొన్నదని తెలిపారు.పాలక కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఒకరిని ఒకరు నిందించుకోవడం కాకుండా అసెంబ్లీలో రైతాంగ సమస్యలపై చర్చించాలని కోరారు జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రైతుల పంట పొలాలని అనకుండా తాగు సాగు నీరును అందించే విధంగా తక్షణం చర్యలకు పూనుకోవాలన్నారు. లేకుంటే రైతాంగాన్ని సమీకరించిఎమ్మెల్యేలఇండ్లును ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లాకు ఈనెల 16న వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎండుతున్న రైతుల పంటలను ఎనమరేషన్తో నష్టపరిహారం అందించుటకు చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ ఆదేశాలతో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు.తక్షణం జిల్లాలోని రిజర్వాయర్లను దేవాదులనీటితో చెరువుకుంటలను నింపాలని, పెండింగ్లోనీ కాలువల పనులనుపూర్తిచేయాలన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి అబ్బాస్ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డిలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో దళిత బంధు ఉద్య మాన్ని అణచలేరు

### దళిత బంధు సాధన సమితి రాష్ట్ర కన్వీ నర్ చిట్టీమల్ల సమ్మయ్య

**మంగపేట,మార్చి 13(నవభూమి):**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న రాష్ట్ర దళిత బంధు సాధన సమి తి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య ను మండల అధ్య క్షులు బియ్యం శ్రీను దళిత బందు నాయ కులను మంగపేట పోలీసులు ముంద స్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా చిట్టి మల్ల సమ్మయ్య మా ట్లాడుతూ 15 నెల లుగా దళిత బంధు అంబేద్కర్ అభయా హస్తం సాధన కోసం శాంతియుతంగా పో రాటం చేస్తుంటే కాం గ్రెస్ ప్రభుత్వం దళిత బంధు కోసం కేటా యించిన నిధులు విడుదల చేయకుం డా అలాగే అంబే ద్కర్ అభ్యాసం పథ కం ప్రారంభిం చకుం డా దళితులకు అ న్యాయం చేస్తుందని వాటి పై ప్రశ్నిస్తుంటే పోలీసులు అక్రమం గా అరెస్టు చేయడా న్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లల్ల ఎకౌం ట్లో ఉన్న డబ్బులు విడుదల చేస్తూ ఈ బడ్జెట్ సమావే శా ల్లోనే రూపకల్పన చేసి నిధులు విడు దల చేయాలని దళి త జాతుల అభ్యు న్నతి కోసం పనిచేసే నాయకులను అరెస్టు చేయడం వల్ల ఉద్య మాన్ని అంచలేరని క ప్రభుత్వాన్ని హెచ్చ రించారు.




## దామెరకుంట గ్రామంలో

# ఊర పందుల బెడద

◆ తరిమికొట్టాలని గ్రామ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు

**కాటారం,మార్చి 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట గ్రామంలో ఊర పందుల బెడద రోజు రోజుకు ఎక్కువ అవుతుందని,ఇంటి పరిసరాలలో సంచరిస్తూ, మలమూత్రాదులు విసర్జిస్తూ,ఇంటి ఆవరణలో ఉన్నటువంటి పెరడు,కూరగాయల తోటలను,మొక్కజొన్న పంటలను,పూల మొక్క లను ధ్వంసం చేస్తూ విజృంభం సృష్టిస్తున్నాయని గురువారం రోజున గ్రామస్తులు గ్రామ కార్యదర్శి గంగాధర్ కు వినతిపత్రం సమర్పించారు.పందుల బెడద నుండి మమ్ముల రక్షించాలని,అనారోగ్యాలు రాకుండా చూడాలని,పంట పొలాలు ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్ట పోతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదివరకు కాటారం పోలీస్ స్టేషన్ లో కూడా పిర్యాదు చేశామని,గ్రామ కార్యదర్శికి కూడా పిర్యాదు చేశామని అయినా కూడా పందుల పెంపకం దారులు వారి పద్ధతి మార్చుకోవడం లేదని,ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని కోరారు.పందుల పెంపకం దారులను గ్రామస్తులు అడిగణచో వారే బెదిరిస్తున్నారని,అట్రాసిటీ కేసు పెడుతాం అని, తిట్ల పురాణం చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా గ్రామంలో పందుల బెడద లేకుండా చేసి గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడాలని,లేని పక్షంలో జిల్లా అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో



ఆత్మకూరి స్వామి,ఇండ్ల సందీప్, సింగణవెన మల్లేష్ యాదవ్,అయిత సాయి,ఇండ్ల లచ్చయ్య,రవీందర్,వెంకటస్వామి,మహేందర్,లింగయ్య, పర్వతాలు,రాజ గట్టు,బాలయ్య,చల్ల తిరుపతి,రాకేష్,హమీద్,బాబు,వలి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ రెగ్యులేషన్ స్కీంపై

# దరఖాస్తు దారులతో సమావేశం

**కాటారం,మార్చి 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల ప్రకారం కాటారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం రోజున కాటారం కాటారం గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు సమావేశం ఏర్పాటు చేశారు.లే - అవుట్ ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) పై ధరకాస్తు దారులకు అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిబంధనలు సూచనలు తెలియజేసారు. ఈ సంధర్భంగా మండల పంచాయతీ అధికారి వీరస్వామి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల కోసం వేసే లే ఔట్లు నిబంధనల ప్రకారం ఉండాలని, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాలన్నా,రహదారులు కూడా నిబంధనల ప్రకారం వెడల్పుతో నిర్మించాలని,ఇంకా పార్కులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లాంటి కామన్ ఏరియాల్లో భూమిని వదిలి పెట్టాలని అవగాహన కల్పించారు. కానీ చాలా మంది రియల్టర్లు వీటిని పాటించ కుండా లే ఔట్ లు వేసేస్తున్నారని,లే ఔట్లలో ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని,రిజిస్ట్రేషన్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు అని,అలా మోసపోకుండా ఎల్ఆర్ఎస్ ఉన్న ప్లాట్ లను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.కావున ప్రతి ఒక్క లే అవుట్ ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించి ప్రభుత్వం నుండి అనుమతి పొందాలని సూచించారు.అలాగే ఇల్లు కట్టు కోవాలని అనుకున్నప్పుడు లే ఔట్ నిబంధనల ప్రకారం లేకుంటే ఇంటి పర్మిషన్లు కూడా రావని తెలిపారు. అందుకే రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ధరకాస్తు దారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరాడు.చాలామంది తమ ఇంటికి ఎల్ఆర్ఎస్ కట్టాలా అని టెన్షన్ పడు తూంటారని,అయితే ఖాళీ ప్లాట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని,ఇంటి నిర్మాణం






అయితే బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఉంటుంది అని తెలిపారు.దాన్ని ఇంకా ప్రభుత్వం ప్రకటించలేదని,నిబంధనలకు విరుద్ధంగా కట్టిన భవనాల విషయంలో ఈ స్కీమ్ వర్కవుట్ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పిల్లి.వీరస్వామి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సునీల్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శఖీర్ ఖాన్,ఇతర గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలకు సమయపాలన కేటాయించాలి

**కాటారం,మార్చి 13 నవభూమి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల నుండి నిత్యం వందల సంఖ్యలో వస్తున్న ఇసుక లారీలు సమయపాలన పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాటారం మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఒక ప్రకటనలో కోరాడు.ఇసుక లారీలు వెళ్లేటప్పుడు సమయ పాలన లేకపోవడంతో లారీ ల డ్రైవర్లు ఇష్టా రాజ్యంగా వస్తున్నారని తద్వార ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యంగా ఇసుక లారీ ల వల్ల పాఠశాలలు,కాలేజీలు ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఉదయం 7 గంటల ప్రాంతం నుండి 10 గంటల వరకు మరల సాయంత్రం వేళల్లో ఇసుక లారీలు నడవకుండా ఉండేలా ఓ సమయాన్ని కేటాయించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరాడు.



## డివైడర్‌పై దూసుకెళ్లిన ఇసుక లారీ





**కాటారం,మార్చి 13 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని చింతకాని క్రాస్ వద్ద గురువారం ఉదయం ఇసుక లారీ డివైడర్ ఎక్కి,డివైడర్ పై నేషనల్ హైవే వారు ఏర్పాటు చేసిన ఐరన్ ప్లేట్స్ ను దూసుకుంటూ అతి వేగంగా కరెంటు స్థంభాన్ని డీ కోని ఆగిపోయింది.కరెంట్ పోల్ లేనట్లయితే శ్రీపాద విగ్రహాన్ని డీ కొట్టే ప్రమాదం ఉండేది.ఆ సమయంలో ఆ ప్రదేశంలో ఎవరూ లేనందున ప్రాణ నష్టం ఏమీ జరుగలేదు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నందున,లారీ అతివేగంగా రావడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలియజేసారు.లారీ ప్రమాదం జరిగిన చోట వాహనాలు యు టర్న్ తీసుకునే ప్రదేశం కాక పోతే ఆ సమయంలో వాహనాలు ఏమి రాక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఇసుక లారీ ల వేగం తగ్గించాలని,కనీసం మండల కేంద్రం మీదుగా వెళ్లే ఇసుక లారీ లకు ఒక సమయం కేటాయించాలని, లారీ డ్రైవర్ లకు అధికారులు అవగాహన కల్పించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు కోరుతున్నారు.

## హెూలీ పండుగను సురక్షితంగా, బాధ్యతతో జరుపుకుందాం: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 13, నవభూమి:** రంగుల పండుగ హెూలీ సందర్భంగా ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు కొన్ని ముఖ్య సూచనలు జారీ చేశారు.చర్మానికి, పర్యావరణానికి హానికరం లేని సహజ రంగులను ఉపయోగించాలని,ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ప్రజా స్థలాల్లో మర్యాదగా ప్రవర్తించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలన్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని,ఈ హెూలీ పండుగను ప్రేమ, ఐక్యత, స్నేహానికి ప్రతీకగా మార్చుకుని, అందరూ కలిసిమెలిసి సురక్షితంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. హెూలీ పండుగ మహబూబాబాద్ జిల్లా ప్రజల జీవితాల్లో ఆనందం, ఐక్యత, శాంతి, సమృద్ధి తీసుకురావాలని కోరుతూ, జిల్లా పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

### మార్చి19లోపు రాజకీయ పార్టీల ప్రతి నిధులతో

# సమావేశాలను పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** మార్చి19లోపు ఓటరు జాబితా సవరణ ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు.గురువారం, హైదరాబాద్ కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాకలెక్టర్ఎన్నికలఅధికారి,రిజ్వాన్ బాషా షేక్ ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా నవీకరించాలని 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలన్నారు.ఓటరు జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణను పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశానికి హాజరైన ప్రతి నిధుల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని అందుకు ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలకు సంబంధించిన వివరాలను మార్చి27లోపు ఎన్నికల కమిషన్కు సమర్పించాలని సూచించారు.జిల్లాస్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశాలను నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ల నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్లవివరాల తొలగింపు,ఫార్మ్ 6,7,8లలో వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని తెలిపారు.ఈవీడియో కాన్ఫరెన్స్లో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా బోధన ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్ మార్చి 13, నవభూమి:** ప్రాథమిక విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ ఆధారిత బోధనను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యెగితా రాణా, కమిషనర్ నర్సింహారెడ్డి హైదరాబాద్‌లోని కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, ప్రోగ్రాం, క్వాలిటీ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యెగితా రాణా మాట్లాడుతూ, ఎస్ సి ఈ ఆర్ టీ తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా కార్యక్రమం లో భాగంగా భాష, గణిత సామర్థ్యాల అభివృద్ధి కోసం కృత్రిమ మేధ ఆధారిత బోధన ప్రారంభించామని తెలిపారు. యాక్సెల్, ఎక్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో మొదటిగా రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయగా, ఇప్పుడు రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల్లో ఈ నెల పదిహేనవ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి జిల్లాలో ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖ అధికారి, ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు, ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎంపికై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓరియెంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ మూడో, నాలుగో, ఐదో తరగతుల విద్యార్థుల్లో భాషా, గణిత సామర్థ్యాలు ఇంకా పటిష్టంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, ఈ లోటును తీర్చడానికే కృత్రిమ మేధ ఆధారిత బోధన ప్రారంభించామని అన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, కృత్రిమ మేధను విద్యారంగంలో వినియోగించడం సమయోచితమైన, ప్రయోజనకరమైన ఆవిష్కరణగా అభివర్ణించారు. ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణను పూర్తిగా అర్థం చేసుకుని, తరగతుల్లో అమలు చేయాలని సూచించారు. కృత్రిమ మేధ ఆధారిత బోధన తక్కువ అభ్యసన సామర్థ్యం గల విద్యార్థులకు వారి స్థాయికి తగిన ప్రశ్నలు, పాఠాలు అందించడం ద్వారా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో ఎంపికైన ప్రాథమిక పాఠశాలలు: చింతపల్లి – సీరోలు మండలం, కొత్తూరు – సీరోలు మండలం,సీరోలు – సీరోలు మండలం,ఇంటికన్నె – కేసముద్రం మండలం, మచ్చర్ల – గూడూరు మండలం, అమ్మాపురం – తొర్రూరు మండలం, పెద్దవంగర – పెద్దవంగర మండలం ఈ కార్యక్రమంలో ఆర్ పీలుగా ఆజాద్ చంద్రశేఖర్ క్వాలిటీ కంట్రోలర్, రవికుమార్ మండల విద్యాశాఖ అధికారి, విజయ్ కుమార్ పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు, యాదగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వ్యవహరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ కలెక్టరేట్ ఎన్ ఐ సి హాల్ నుంచి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో భాషా, గణిత నైపుణ్యాలను కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కీలకమైన చర్యలు తీసుకుంటోంది.





## గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను సన్మానించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





**మహబూబాబాద్ టౌన్ మార్చి 13,నవభూమి:** రాష్ట్ర స్థాయి గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ. శివను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రమశిక్షణ, కఠినమైన శ్రమ, పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యమైనా సాధ్యం. ఉద్యోగ బాధ్యతలతో పాటు చదువులోనూ ఎస్.ఐ. శివ సాధించిన ఈ విజయాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విధుల్లో నిబద్ధతతో పాటు చదువుపై ఆసక్తి చూపి, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రూప్-2 పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం ఇతర పోలీస్ సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, టౌన్ సీఐ దేవేందర్, ఆర్ఐలు నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా హోలీ సంబరాలు

**మహాముత్తారం మార్చి13 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. కల్తీ లేని రంగులను వాడాలని కెమికల్స్ తో కూడిన రంగులు వాడడం వలన కళ్ళు దెబ్బతింటాయని చర్మం పాడవుతుందని స్థానిక ఉపాధ్యాయులు తెలియజేశారు. ప్రకృతిలో సహజ సిద్ధంగ లభించే మోదుగ పూలు వంటి రకరకాల పుష్పాలతో రంగులను తయారు చేసుకొని వాడాలని విద్యార్థులకు సూచించారు. హోలీ సందర్భంగా ఒకరి మీద ఒకరు కోడిగుడ్లు కొట్టుకోవడం, నీటి బురద రాసుకోవడం చేయవద్దన్నారు. కెమికల్స్ తో తయారుచేసిన రంగులను వాడొద్దన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేరింతల కొడుతూ పాఠశాలలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్, కవిత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### 16న నిర్వహించే సీఎం బహిరంగ సభలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

◆ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** ఈనెల 16న నిర్వహించే సిఎం బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం. శ్రీహరి పిలుపు నిచ్చారు. ఈసందర్వంగా గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో కాంగ్రెస్పార్టీ కార్యకర్తలకుఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలోనిఆయాగ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణపై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు ఏకైక స్వార్థమైనది నియోజకవర్గ అభివృద్దే అన్నారు నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎల్లప్పుడూ తాపత్రయ పడతాననిఅన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం800 కోట్లవిలువైన పనులకు మంజూరుతీసుకువచ్చానన్నారు. నియోజక వర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ తీసుకువచ్చి 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపించడంజరుగుతున్నదని అన్నారు. దాంతో ఇం కాచేపట్టవల్సిన అభివృద్ధి పనుల వివరాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని ఎక్కువ నిధులను మంజూరు తీసుకోవడం కోసమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అందరి సహకారం ఉండాలని, నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలన్నా ముఖ్యమంత్రికి ఉన్నయువంటి అభిమానాన్ని కాపాడుకోవాలన్నారు. ఈనెల 16న స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

### ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# అలరించిన వీడ్కోలు కార్యక్రమం

◆ విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యం

**కాటారం,మార్చి 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం రోజున సాయంత్రం ఫేర్వెల్ డే ను ఘనంగా నిర్వహించారు. మొదటగా విద్యార్థులతో వారి తల్లి దండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగానిర్వహించారు. పండితుడు బ్రాహ్మణుడు మాడుగుల నాగరాజు శర్మ విద్యార్థుల చేత వారి తల్లి దండ్రులకు మంత్రోచ్చారణల మధ్య పాద పూజ చేయించారు. ఈ సంధర్భంగా పదవ తరగతి విద్యార్థులకు క్రింది తరగతుల వారు ఫేర్వెల్ పార్టీ ఇచ్చారు. విద్యార్థులు అన్ని కులాలకు,మతాలకు అతీతంగా వివిధ వేషధారణ లో నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. సాయంత్రం పాఠశాల ఆవరణ లో వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు,డ్యాన్సు లు ,చిన్నారులు ప్రదర్శించిన స్పీచ్ లు పలువురినిఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి బాగా చదువుకోని తల్లిదండ్రులకు విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్య అనేది తరగని ఆస్తి అని,చదువు తోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.















# తునికాకు డబ్బులు సంవత్సరమైనా అకౌంట్లో పడలేదని బాధితుడి ఆవేదన



**మహాముత్తారం మార్చి13 నవభూమి:** మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన రత్నం గణేష్ తండ్రి పేరు చిన్నయ్య అనే వ్యక్తి తునికాకు సేకరణ చేసి ప్రభుత్వానికి అమ్మితే సంవత్సరమయినా డబ్బులు అకౌంట్ లో పడలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపు 8700 రూపాయల పని చేశానని ఇంతవరకు ఒక రూపాయి కూడా అకౌంట్ లో పడలేదని బాధ వ్యక్తం చేశాడు. ఈ విషయం గురించి కాటారం రేంజ్ ఆఫీసు చుట్టూ చెప్పులు అరిగేటట్టు తిరిగినా కూడా ప్రయోజనం లేకపోయిందన్నాడు. అటవీ శాఖ అధికారులను సంప్రదించిన ప్రతి సారి రేపు మాపు డబ్బులు వస్తాయని వేచి ఉండాలని చెబితే ఇప్పటికీ సంవత్సరం అయింది కానీ తన సమస్య పరిష్కారం కాలేదు అన్నాడు. మండల మరియు జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన తనకు న్యాయం చేయాలని కోరాడు.

# నల్ల శ్రీరామ్‌ని పరామర్శించిన భైరుభార్గవ్

**పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భైరుభార్గవ్**



**పాలకుర్తి నవభూమి మార్చి 13** జిల్లాలోని దేవరుప్పుల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ని ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భైరుభార్గవ్ గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని,ప్రజాక్షేత్రంలో తిరిగి అడుగు పెట్టాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో యాకుబ్ రెడ్డి,రాజిరెడ్డి,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**రాయపర్తి-నవభూమి:** మండలంలోని కొండూరు జెడ్పిహెచ్ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, మత్తు పదార్థాల వనం వల్ల కలిగే అనర్థాలపై గురువారం 'జెండర్ ఈక్వాలిటీ గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్' నేతృత్వంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్వరూప ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గుడుంబా, బెల్లం, గంజాయి, డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు.ఇలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొనతం పద్మలత, ఉపాధ్యాయులు శ్రీదేవి, అనిత రాణి, అమర స్వర్ణ, రమాదేవి, సత్యం, రామ్ రెడ్డి, ఆచార్య, సత్యనారాయణ, రఘు, వెంకటరమణ, నాగరాజు, శ్యాంసుందర్, బోజ్యా నాయక్, స్వామి, శివకృష్ణ పాల్గొన్నారు.



## 15న ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో

# కృత్రిమ మేధ బోధన ప్రారంభం

**రాష్ట్రవిద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 13** ఈనెల 15న ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ బోధన ప్రారంభమని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగీతా రాణా తెలిపారు.గురువారం, హైదరాబాద్ నుంచి రాష్ట్రవిద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా కమిషనర్ ఈవీ నర్సింహారెడ్డిలు విద్యా శాఖ బలోపేతం నూతన విద్యావిధానం తదితర అంశాలపై అన్నిజిల్లాల కలెక్టర్లు,విద్యా శాఖ అధికారులు,అకడమిక్ పర్యవేక్షణ అధికారులతో దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ,ఎస్సీఈఆర్టీ ( తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్రశిక్షా విద్యా శాఖ మౌలికభాషా గణితసామర్థ్యాల సాధన కార్యక్రమంలో(ఎఫ్ఎల్ఎన్)భాగంగా కృత్రిమ మేధను ఉపయోగించి బోధనను మెరుగుపరిచేందుకు ఏఎక్స్ఎల్, ఏక్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలట్ ప్రాజెక్టుగా6జిల్లాల్లో ప్రారంభించింది అని అన్నారు. ఆయా జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా ఈనెల15వ తేదిన ప్రారంభించేందుకు సంకల్పించామన్నారు.ప్రతి జిల్లా నుంచి అకడమిక్ మానిటరింగ్ అధికారి, మండల విద్యాధికారి, పాఠశాల సముదాయప్రధానోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఇలా ప్రతి జిల్లా నుంచి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా3,4,5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసనా సామర్థ్యాలను సాధించడం కోసం ఈకార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీన ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.కృత్రిమ మేధను విద్యారంగంలో ఉపయోగించడం చాలా గొప్ప ఆలోచనని ఈకృత్రిమ మేధ బోధన వెనుకంజలో ఉన్న విద్యార్థులకనుగుణంగా ప్రశ్నలను రూపొందించి వారిలో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు.జిల్లాలో ఎంపికైన ప్రాథమిక పాఠశాలల వివరాలు (1).బచ్చన్నపేట మండలం - ఎంపీపీఎస్ ఇటుకాలపల్లి(,2).బచ్చన్నపేట మండలం - ఎంపీయూపీఎస్ దుబ్బకుంటపల్లి(3). చిల్పూర్ మండలం -ఎంపీపీఎస్ రాజవరం (4).చిల్పూర్ మండలం - ఎంపీపీఎస్ లింగంపల్లి(5) చిల్పూర్ మండలం ఎంపీపీఎస్ శ్రీపతిపల్లి(6)దేవరుప్పుల మండలం -ఎంపీపీఎస్ నీర్మల (7) జనగామ మండలం - ఎంపీపీఎస్ మరిగడి(8)కొడకండ్ల మండలం - ఎంపీయూపీఎస్ పాకాల(9) లింగాల ఘనపురం మండలం - ఎంపీపీఎస్ కళ్లెం (10)లింగాల ఘనపురం మండలం - ఎంపీయూపీఎస్ నేలపోగుల (11)పాలకుర్తి మండలం - ఎంపీపీఎస్ బొమ్మెర (12) పాలకుర్తి మండలం - ఎంపీపీఎస్ తొర్రూరు(జే) (13) తరిగొప్పుల మండలం - ఎంపీపీఎస్ అబ్దుల్ నాగారం(14) జాఫర్గడ్ మండలం - ఎంపీపీఎస్ ఉప్పుగల్(15)జాఫర్గడ్ మండలం ఎంపీపీఎస్ తిడుగు(16)జఫర్గడ్ మండలం -ఎంపీపీఎస్ హిమ్మత్ నగర్ (17)పాలకుర్తి మండలం - ఎంపీపీఎస్ చెన్నూర్లు ఉన్నాయనితెలిపారు.ఈవీడియో సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, ఏఎంఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మడి పారదు.. పంట పండదు

**వరంగల్ నవభూమి** చెరువులు, కుంటలు ఎండిపోయినయ్.. వాగులు, చెక్ డ్యాముల్లో చుక్క నీరు లేదు. భూగర్భ జలాలు పడిపోయినయ్.. బావులు అడుగంటినయ్.. బోర్లు పోస్తలేవు.. రెండు తడులు పారితే చేతికొచ్చే పంట సాగు నీరు లేక కళ్లముందే తెర్లవుతున్నది. ఎస్సారెస్పీ, దేవాదుల కాల్వలల్ల నీళ్లొస్తయన్న ఆశతోటి యాసంగిలో వరి, మక్కజొన్న, ఇతర పంటలు సాగు చేసినం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కరువును తీసుకొచ్చింది. నీళు ‚న్నా పంటలకు వదలక మమ్ములను అరిగోస పెడుతున్నది' అంటూ రైతులు రాష్ట్ర సర్కారుపై మండిపడుతున్నారు. ఎండిపోతున్న పంటలు కాపాడుకునేందుకు తండ్లాడుతున్నరు.వాగుల్లో జేసీబీలతో చెలిమలు తోడడం, బావుల్లో పూడిక తీయడం చేస్తున్నారు. అయితే ఇన్ని పాట్లు పడి నీరు పారిద్దామంటే విద్యుత్ కష్టాలు మరింత ఇబ్బంది పెడుతున్నాయని, ఒక్క మడి పారకముందే కరెంట్ పోతున్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సగం పంట పోతే పశువుల మేతకు వదిలిపెట్టామని, మరో పదిరోజులు ఇదే పరిస్థితి ఉంటే మొత్తం ఎండుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత కష్టపడినప్పటికీ చివరికి పంట చేతికొస్తుందో.. లేదోనని, పెట్టిన పెట్టుబడి తిరిగొస్తుందో.. రాదోనని ఆందోళన చెందుతున్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క గుంట కూడా పంట ఎండలేదని గుర్తుచేసుకుంటున్నరు. అప్పుడు కాంగ్రెస్ మాటలకు ఆశపడి.. ఇప్పుడు గోసపడుతున్నామని బోరుమంటున్నారు.రూ. లక్షతో ఫిల్టర్ వేస్తున్న.. మల్హార్ : గత 15 ఏళ్లుగా మానేరు పరీవాహక ప్రాంతంలో ఐదెకరాల పొలం సాగు చేస్తున్న. గత పదేళ్ల నుంచి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర నుంచి పంటలకు నీటి తిప్పలు తప్పడం లేదు. గతంలో మానేరు పక్కన 40 ఫీట్ల ఫిల్టర్ వేస్తే నా పొలానికి పుష్కలంగా నీరందేది. ఇప్పుడు దానిలో నీరు లేక పక్కనే రూ. లక్ష ఖర్చు చేసి 100 ఫీట్ల లోతుతో మరో ఫిల్టర్ వేస్తున్న. అయినా నీరు పడుతుందో.. లేదో.. అని ఆందోళనగా ఉంది. చెరువులు, కాల్వలు, వాగులు ఎండిపోయి పంటలు సాగు చేసే పరిస్థితి పోయింది. మళ్లీ పదేళ్లు వెనక్కి వెళ్లినట్టు తయారైంది. రైతులకు మళ్లీ కన్నీరే మిగిలింది. మా కోసం కాదు.. పంటల కోసం నీరివ్వాలని వేడుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదు.తుంట దించి.. మొద్దు ఎత్తుకున్నం దేవరుప్పుల : పదేండ్లు కేసీఆర్ సారు చేసిండు గదా.. రేవంత్‌రెడ్డి బా గా మాట్లాడుతుండని ఒక్కసారి ఓటేసి చూద్దామనుకున్నం. ఇంత



గందరగోళం అయితదనుకోలే. రైతుల ఎంబ డే పడ్డడు. రుణ మాఫీ లేదు. రైతు భరోసా పడుతలేదు. 3 ఎకరాలు నాటు పెడితే బోర్లు పోయక మొత్తం ఎండిపోయింది. ఏది చూసినా కరువే. ఇన్ని నీళ్లొదులుతె రైతులు బాగుపడుతరుకదా. దయాకర్‌రావు ఉంటే ఇట్ల చెప్పితే అట్ల నీళ్లు వచ్చేది. ఒద్దంటే కాల్వలు పారేది. ఇంత కరువు పదేండ్లలో ఎన్నడు చూడలే. అడిగేటోడు లేడు. తుంట దించి మొద్దు ఎత్తుకున్నట్లు ఉంది మా పరిస్థితి.- గుగులోత్ తేజ్యా, రైతు, పెద్దతండా ఏడు బోర్లు ఏసినా నీరు పడలే..బచ్చన్నపేట : మాది జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల పరిధి మొండికుంట. మాకున్న 11 ఎకరాల్లో వరి పంట సాగు చేసినం. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోస్తలేవు. దీంతో నీరందక పంటంతా ఎండిపోయింది. సాగు కోసం రూ. 2.50 లక్షల పెట్టుబడి పెట్టిన. పంటను కాపాడుకునేందుకు రూ. 4.50 లక్షలు అప్పులు తెచ్చి ఏడు బోర్లు ఏసినం.ఒక్కదాంట్లో కూడా నీరు పడకపోవడంతో పంటంతా పశువులకు మేతగా మారింది. గత సీజన్‌లో చేతికొచ్చే సమయంలో వడగళ్లు పడడంతో పంటంతా నేలపాలైంది. ఒక్క ఎకరానికి కూడా పరిహారం రాలేదు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు సమృద్ధిగా సాగునీరివ్వడంతో పంటలు బాగా పండించినం. గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపితే మాకు ఇబ్బంది కలిగేది కాదు. కళ్ల ముందే ఇన్ని ఎకరాల పంట ఎండిపోతుంటే ఏం చేయలేని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం నీళ్లు విడుదల చేసి పంటలు కాపాడాలే.వరి పంటకు ట్యాంకర్‌తో నీరు..జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం బండ్లగూడెం గ్రామానికి చెందిన ఈ రైతు పేరు చల్ల మల్లారెడ్డి. ఏటా యాసంగిలో ఐదెకరాల్లో వరి పంట సాగుచేసేవాడు.